www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 140, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 2, /- గురువారం -20 - ఆగష్టు - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## 2027 ఎన్నికలే లక్ష్యం.. బ్రాహ్మణులను ఆకట్టుకునే పనిలో మాయావతి!




2027 యూపీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ వ్యూహరచన

గతంలో అధికారం తెచ్చిపెట్టిన దళిత-బ్రాహ్మణ ఫార్ములాపై ఫోకస్

## జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం: అమెరికా రాయబారి కీలక వ్యాఖ్య




- జమ్మూకశ్మీర్ భారత్‌లో కీలక భాగం అన్న అమెరికా రాయబారి సెర్జియో గోర్
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో పర్యటిస్తున్న యూఎస్ ప్రతినిధి
- భద్రత మెరుగుపడింది, ప్రయాణ ఆంక్షలు సడలించాలన్న రాయబారి

## బలూచిస్థాన్‌లో పాక్ దాడులు.. జోక్యం చేసుకోవాలంటూ ట్రంప్‌కు బలోచ్ నేతల లేఖ




30 మందికి పైగా పౌరులు మరణించారని ట్రంప్‌కు బలోచ్ అమెరికన్ కాంగ్రెస్ లేఖ

దాడుల్లో అమెరికా ఆయుధాలు వాడారా? అని విచారించాలని విజ్ఞప్తి

# వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.200 కోట్ల పరిహారం

## ఏడు పునరావాస కాలనీల్లో వేగంగా మౌలిక వసతుల కల్పన

- వెలిగొండ నిర్వాసితులకు సీఎం చంద్రబాబు భరోసా.. మరో రూ.200 కోట్ల పరిహారం విడుదల
- బాధితులకు శాసనసభ ప్రాంగణంలో చెక్కు అందించిన సీఎం చంద్రబాబు
- ఇప్పటివరకు నిర్వాసిత కుటుంబాలకు మొత్తం రూ.518 కోట్లు చెల్లింపు
- త్యాగాలు చేసిన నిర్వాసితులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ



అమరావతి: దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభానికి సమీపిస్తున్న వేళ, ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా పరిహారం అందించిన ప్రభుత్వం, మిగతా 2 లో




## 37 డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాలు.. 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు

- రాష్ట్రంలో 37 డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామన్న మంత్రి
- 175 నియోజకవర్గాల్లో మోడల్ గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రణాళిక
- ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, కడప లైబ్రరీ 9 నెలల్లో పూర్తి చేస్తామని హామీ
- అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటుకు సన్నాహాలు

అమరావతి: రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇందులో




## కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు.. విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ

దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందన్న ఖర్గే

ప్రముఖ విద్యాసంస్థలన్నీ ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆరోపణ

కేంద్రం నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపై నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శ




## ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు: చంద్రబాబు

- ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే విలువ ఉంటుందన్న చంద్రబాబు
- వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని వ్యాఖ్య
- జగన్ కు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందన్న సీఎం

# ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి

## రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ

- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా
- ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు
- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయి



అమరావతి: కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా 2 లో

# పెట్టుబడులే లక్ష్యం.. సీఎం రేవంత్ 10 రోజుల విదేశీ పర్యటన

## యూకే, అమెరికాలో పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం

- ప్రఖ్యాత వర్సిటీలు, గ్లోబల్ సీఈవోలతో సమావేశాలు
- లండన్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ కుమార్తె వివాహానికి హాజరు
- ఢిల్లీ సీడబ్ల్యూసీ భేటీ అనంతరం పయనం



హైదరాబాద్: తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, విద్యా రంగంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. నేటి నుంచి (ఆగస్టు 20) ఆయన యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), మిగతా 2 లో

# వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

- గీత కార్మికులకు పింఛన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన
- వారి కోసం ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి చెట్ల పెంచుతామన్న సీఎం
- కేసీఆర్ సర్కార్ పిల్లల చదువులను విస్మరించిందని విమర్శలు
- హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: తెలంగాణలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ గీత కార్మికుడికి పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు. మిగతా 2 లో




## 22ఏ భూ బాధితులకు అండగా బీఆర్ఎస్

- తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత భూ బాధితులతో సమావేశం
- ప్రభుత్వం కుట్రతో భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చుతుంది
- కష్టాల్లో ఉన్న వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- మంచి మాటతో ప్రభుత్వం వినక పోతే ఎలాంటి పోరాటానికి అయినా సిద్ధం
- ముఖ్యమంత్రి,పొంగులేటికి రియల్ ఎస్టేట్ బాగా తెలిస్తే,బీఆర్ఎస్ నాయకులకు పోరాటాలు



## భారీ చిత్రాలకు కొత్త రూల్.. తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు

- టికెట్ ధరల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కొత్త జీవో
- పెంచిన టికెట్ వసూళ్లలో 20% సంక్షేమానికి కేటాయింపు
- టీజీఎఫ్‌డీసీ, సినీ కార్మికుల ఫెడరేషన్‌కు ఈ మొత్తం
- నిర్మాతలు ఎగ్జిబిటర్ల నుంచి వసూలు చేయాలని ఆదేశం
- 'పెద్ది', 'రాజాసాబ్' వంటి భారీ చిత్రాలకు ఈ నిబంధన వర్తింపు

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ్ పుల్లారెడ్డి**

**పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ్ పుల్లారెడ్డి, కౌన్సిలర్ యూసుఫ్, పరిగి మున్సిపల్ కో-ఆప్షన్ స సభ్యుడు అనం అంజనేయులు రోడ్డు పనులను పరిశీలించారు**

**పనులను వేగవంతంగా చేయాలని నాణ్యతతో కూడిన పనిచేయాలని పేర్కొన్నారు ప్రజలకు మరింత మెరుగైన ప్రయాణం అందించేందుకు రోడ్డుపై మొరం వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి నియోజకవర్గంలో ప్రధానంగా పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ గతంలో ఎప్పుడు లేని విధంగా రోడ్ల పనులు చేయిస్తున్నారని పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ్ పుల్లారెడ్డిలు అన్నారు. బుధవారం పరిగి మున్సిపల్ పరిధిలోని ఎర్రగడ్డ పల్లి సుల్తాన్ నగర్ నారాయణపూర్ రోడ్డుపై వేస్తున్న మొరం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో రోడ్లు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను గతంలో ఎప్పుడు లేని విధంగా చేపడుతున్నదని పేర్కొన్నారు. శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి నిరంతరం పరిగి అభివృద్ధి ధ్యేయంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం స్థానిక పరిగి పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ సమస్యలు ఎక్కడ ఉన్న దృష్టికి తీసుకు వెళుతున్నారని ఎవరి దృష్టికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు మా పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎర్రగడ్డ పల్లి నారాయణపూర్ సుల్తాన్ నగర్ గ్రామాలకు సంబంధించి ప్రయాణికులకు మరింత మెరుగైన ప్రయాణం అందించేందుకు రోడ్డుపనులు చేయడం జరుగుతున్నది అన్న విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంకుల్ గడ్డ అంజి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు భజనలు

**పరిగిలో ధర్మశాస్త్ర ప్రభు అయ్యప్ప దేవాలయంలో శాశ్వత ధర్మకర్త పాలాది శ్రీనివాస గుప్తా ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం భజన కార్యక్రమం**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి పట్టణంలోని సిద్ధాంతి కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి ధర్మకర్త పాలాది శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో భక్తులు అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ ధర్మకర్త పాలది శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# పరిగి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశం

**కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా పటిష్టంగా చేసేందుకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు సూచనలతో సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి (నస్కల్) దండు అశోక్, పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ,పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి, పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేశారు**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు వార్డు కమిటీలు, బూత్ కమిటీలు, పట్టణ కమిటీ నిర్మాణంపై విస్తృతంగా చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధార సింగ్ సూచనలతో, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీని మరింత బలోపేతం చేయడం, వార్డు కమిటీలు, బూత్ కమిటీల ఏర్పాటు, పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ నిర్మాణంపై విస్తృతంగా చర్చించారు.ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడంతో పాటు, ప్రతి బూత్ స్థాయిలో



నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, సీనియర్ నాయకులు పాలది శ్రీనివాస్ గుప్తా, కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కమల్, జిల్లా కార్యదర్శులు అక్బర్, రహీమ్ పటేల్, కౌన్సిలర్లు చంద్రయ్య,అయ్యుబ్,అఖిల శ్రీనివాస్, ఏజాజ్, నాయకులు గానమోని శ్రీనివాన్,యూసుఫ్, కుడుముల యాదయ్య, ఫిరంగి వెంకటరామిరెడ్డి, రవికాంత్ రెడ్డి, తౌర్యా నాయక్, బాలు, అఖిల్, మాణిక్యం, గౌతమ్, ఖలీల్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత రెడ్డి, కావలి లక్ష్మి, శశికళ, సరిత,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమావేశం:-ఎస్పీ స్నేహమేహర




వికారాబాద్ జిల్లా పరిగి ( మహి న్యూస్): ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన కేసుల దర్యాప్తు, కోర్టు విచారణలు, పెండింగ్‌లో ఉన్న కేసులు, నేరస్థులకు శిక్షలు పడేలా దర్యాప్తు మరియు ప్రాసిక్యూషన్ విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులతో కేసుల వారీగా సమీక్ష నిర్వహించి, కేసుల దర్యాప్తులో నాణ్యత, సాక్ష్యాధారాల సేకరణ, ఛార్జ్‌షీట్‌ల దాఖలు, కోర్టు విచారణలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. కేసుల్లో సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించడం, సాక్షులను సమర్థవంతంగా కోర్టులో ప్రవేశపెట్టడం, ప్రాసిక్యూషన్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవడం, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ఎస్పీ గారు అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా మహిళలు, చిన్నారులు, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, దర్యాప్తు అధికారులు కోర్టు డ్యూటీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నేరస్తులకు చట్టపరంగా శిక్ష పడేలా ప్రాసిక్యూషన్‌ను బలోపేతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేశ్ మీనా, తాండూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అన్వేష్, జానయ్య, వికారాబాద్ అంజయ్య, తాండూర్ యాదయ్య, పరిగి డి.ఎస్.పి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ అనిల్ కుమార్, జిల్లాలోని లు, కోర్టు డ్యూటీ అధికారులు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పరిగి మండలంలో7956 మంది ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ నుంచి నోటీసులు

## -తాసిల్దార్ దగ్గర హెల్ప్ డెస్క్‌ను సంప్రదించండి!

**ఎలక్షన్ కమిషన్ కు సంబంధించి నోటీసులు బి ఎల్ ఓ ల నుంచి అందుకున్న ఓటరు వెంటనే ఓటుకు సంబంధించిన తగు ఆధారాలను తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న హెల్ప్ డెస్క్ లో అందచేయాలి**

**ఒకవేళ హెల్ప్ డెస్క్ లో ఓటుకు సంబంధించిన తగు ఆధారాలు అందచేయకపోతే తమ ఓటును శాశ్వతంగా తొలగించే అవకాశం ఉంది**

**కావున ఓటర్ మహాశయులు తమ జీవితకాలం మళ్లీ ఓటు వేసే అవకాశం కోల్పోతారు**

**ఆయాబూతులలో బి ఎల్ ఓ లు నోటీసులు అందజేస్తారు బీఎల్ఓ లతో నోటీసులు అందుకున్న ఓటర్లు స్థానిక తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలి మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట్ రాములు**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): ఎలక్షన్ కమిషన్ నుంచి నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఓటుకు సంబంధించిన తగు ఆధారాలను స్థానిక పరిగి తాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని లేదంటే తమ ఓటు తొలగించబడుతుందని జీవితకాలంలో మళ్లీ ఓటు వేసే అవకాశం ఉండదని ఈ విషయాన్ని గమనించాలని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీ వెంకట రాములు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీ వెంకట రాములు వివరాలు వెల్లడించారు. పరిగి రూరల్ లో మొత్తం ఓట్లు 3180 ఇందులో మ్యాపింగ్ అయినాయి 27600, మ్యాపింగ్ కానివి 3250, అనుమాలిస్ లిస్ట్ 7956 మ్యాపింగ్ అయినవి ఓటు వచ్చింది పేరులో గాని ఇంటి పేరులో గాని తల్లిదండ్రుల పేరులో గాని ఏ చిన్న తప్పు దొర్లిన ఆ ఓటును పక్కకు తీసి పెట్టడం జరుగుతుంది దానికోసం ఎలక్షన్ కమిషన్ ఒక నోటీసును ఓటర్కు పంపడం జరుగుతుంది ఆధార్ కార్డు తీసుకువెళ్లి ఎలక్షన్ కమిషన్ చూయించిన మరో పదకొండు 11 ఆధారంలో ఏదో ఒకటి తీసుకొని ఎంపీడీవో ఆఫీస్కు గాని ఎమ్మార్వో ఆఫీస్ కి గాని అక్కడ ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లో మీ ఆధారాలను సమర్పించినప్పుడే మీ ఓటుకు భద్రత దొరుకుతుంది లేదంటే మీ ఓటు తొలిగిపోతుంది ఈ అవకాశము వచ్చేనెల 16వ తారీకు అంటే సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఈ ఆధారాలను ఎల్పీ డెస్క్ లో మీరు అందజేయాలి లేనిచో మీ ఓటును తొలగించబడుతుంది కనుక మండల ప్రజలందరూ గమనించి వెంటనే తమ ఓటుకు సంబంధించిన పరిగి మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు మండల ప్రజలు కోరారు. ఒకవేళ మీరు తొందరపడి తమ ఓటు విషయం భద్రత కల్పించుకొనుటకు ఎటువంటి ఆధారాలు సమర్పించని యెడల తమ జీవిత కాలంలో మళ్ళీ ఓటు నమోదు చేసుకునే అవకాశం కోల్పోతారు కావున మండల ప్రజలు గమనించి తమ జీవితకాలంలో ఓటు వేసే అవకాశం ఉండాలంటే కచ్చితంగా ఓటుకు సంబంధించిన తగు ఆధారాలను తాసిల్దార్ కార్యాలయం దగ్గర హెల్ప్ డెస్క్ లో అందజేయాలని మరోసారి పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు పరిగి మండల ప్రజలను కోరారు ఈ విషయంలో ఆయా గ్రామాలలో పనిచేస్తున్న బిఎల్ఏలు దగ్గర ఉండి గ్రామములో ఉన్న ఓటర్లను తాగు ఆధారాలు ఇచ్చి పంపే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు అయ్యా పరిగి ఓటర్ మహాశయులారా పరిగి మండలంలో ఓటుకు సంబంధించి ?7956 మంది ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ నుంచి నోటీసులు పంపించనున్నారు నోటీసులు పంపించిన వెంటనే నోటీసులు అందుకున్న ఓటర్ మహాశయులు పరిగి తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న హెల్ప్ డెస్క్ ను సంప్రదించి ఓటుకు సంబంధించిన తగు ఆధారాలను హెల్ప్ డెస్క్ లో అందజేయాలి లేనియెడల తమ జీవిత కాలంలో మళ్లీ మీరు ఓటు వేసే అవకాశాన్ని కోల్పోతారు. ఈ విషయాన్ని గమనించి ఎలక్షన్ కమిషన్ నుంచి తమకు నోటీసు వచ్చిన వెంటనే తగు ఆధారాలను హెల్ప్ డెస్క్ లో అందజేయగలరు. 7959 మందికి ఎలక్షన్ కమిషన్ పరిగి మండల్ లో నోటీసులు అందజేయనున్నారు ఒకవేళ నోటీసుకు స్పందించకుంటే ?7959 ఓట్లు పరిగి మండలంలో తొలిగిపోతాయి కనుక ఈ విషయాన్ని ఆయా పార్టీల రాజకీయ నాయకులు ఓటర్లు గమనించాలని కోరుతున్నాను

## మోమిన్ పెట్ సిఐ కార్యాలయంలో ఎస్పీ వార్షిక తనిఖీ:-జిల్లా ఎస్పీ స్నేహమేహర



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మోమిన్‌పేట్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని మోమిన్‌పేట్, మార్పల్లి, నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ల శాంతిభద్రతలు, నేర పరిస్థితులు, తీవ్రమైన నేరాల దర్యాప్తు, పెండింగ్ కేసులు, పోలీస్ రికార్డులు, నమోదు, సమన్లు, గన్ లైసెన్సులు, కెమెరాల ఏర్పాటు తదితర అంశాలను సమీక్షించారు. పోలీస్ రికార్డులు, కేసు ఫైళ్ల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ , తీవ్రమైన నేరాల కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు సంబంధిత కేసులను నిరంతరం సమీక్షిస్తూ , సమన్ల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలని,




లో కేసులకు సంబంధించిన వివరాలను పూర్తి స్థాయిలో నమోదు చేయడంతో పాటు రికార్డుల ఆన్‌లైన్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రామాలు, ప్రధాన రహదారులు, ప్రాంతాల్లో నిఘాను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మోమిన్‌పేట్ సర్కిల్ పరిధిలో కెమెరాల ఏర్పాటులో సాధించిన పురోగతిని ఎస్పీ అభినందించారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ కార్యాలయ వాతావరణం పట్ల సంతృప్తి, ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసింగ్ సేవలు అందించడంతో పాటు, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు ప్రజా భద్రతలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, మోమిన్ పేట్ వెంకట్, ఎస్.ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## పరిగి సబ్ జైల్లో భద్రత ఏర్పాటును పరిశీలించిన - ఎస్పీ స్నేహమేహర





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి సబ్ జైలును సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, పరిశీలించారు పరిగి సబ్ జైలును సందర్శించి సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు.సబ్ జైలులోని భద్రతా ఏర్పాట్లు, ఖైదీల భద్రత, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది విధులు తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. జైలు పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జైలులోకి అనధికారిక వస్తువులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు పోలీస్, జైలు సిబ్బంది సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, లోపాలు గుర్తించిన వెంటనే వాటిని సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జైలు అధికారులు భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధులు, అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలపై జిల్లా ఎస్పీకి వివరాలు అందించారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా , పరిగి డిఎస్పి శ్రీనివాస్, ఏఆర్ డిఎస్పి వీరేష్, పరిగి సిఐ కొండల్ రెడ్డి, పరిగి సబ్ జైల్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, పరిగి ఎస్ఐ మోహన కృష్ణ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## అనామాలిస్ ఓట్లకు నోటీసులు జారీ చేయాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చట్టసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముసాయిదా ఓటరు జాబితా, జిల్లాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ వివరాలు, నోటీసులు జారీ, తదనంతరం విచారణ నిర్వహించే ప్రక్రియపై అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నో మ్యాపింగ్, అనమలిస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా 395 మంది ఎ.ఈ.ఆర్.ఓ. లను కేటాయించి, వారికి కొత్త లాగిన్లు ఏర్పాటు చేసి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్



ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిర్ణీత విధానంలో విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 2 లక్షల 10 వేల 297 మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్సు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, డి ఆర్ ఓ స్వర్ణా లత , మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, ఎన్నికల సుపరింతెన్డేంట్ నేమత్ హాలి ,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్ వెంకటేశ్వర్

రేణిగుంట, మహి న్యూస్, ఆగష్టు 19 : జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఇ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సి డబ్ల్యు సి గోదామును బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట భాగ్యలక్ష్మి, పవన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెరా అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనొద్దు

**రెరా అనుమతి, ప్రాజెక్టు నమోదు పరిశీలించాలి**

**కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలి: ఏపీ రెరా చైర్మన్ శివారెడ్డి**



కర్నూలు, ఆగస్టు 19: (మహి న్యూస్): రెరా అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రెరా) చైర్మన్ శివారెడ్డి సూచించారు. ప్లాట్లు లేదా ఇతర రియల్ ఎస్టేట్ ఆస్తులు కొనుగోలు చేసే ముందు సంబంధిత ప్రాజెక్టుకు రెరా అనుమతి, నమోదు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కొనుగోలుదారులకు సూచించారు. బుధవారం కర్నూలులోని హోటల్ కె. ఫార్చ్యూన్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో రెరా నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు, డెవలపర్లు, ఏజెంట్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ రెరా చైర్మన్ శివారెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు కొనుగోలుదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు రెరా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.

### ప్రాజెక్టుల నమోదు తప్పనిసరి




ఏపీ రెరాలో ఇప్పటివరకు తమ ప్రాజెక్టులను నమోదు చేసుకోని నిర్మాణదారులు, డెవలపర్లు వెంటనే ప్రాజెక్టులను నమోదు చేసుకోవాలని సూచించారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఏజెంట్ల నమోదు, నిబంధనల అమలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. రెరా నిబంధనలకు అనుగుణంగా ప్రాజెక్టుల నిర్వహణ, కొనుగోలుదారుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.

### కొనుగోలుకు ముందు పరిశీలించాలి

కొనుగోలుదారులు ప్లాట్లు లేదా ఇతర రియల్ ఎస్టేట్ ఆస్తులు కొనుగోలు చేసే ముందు సంబంధిత ప్రాజెక్టుకు రెరా అనుమతి, నమోదు ఉందా లేదా పరిశీలించుకోవాలని చైర్మన్ సూచించారు. రెరా నిబంధనలకు అనుగుణంగా ఉన్న ప్రాజెక్టులనే ఎంపిక చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను నివారించవచ్చన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన చట్టాలు, నిబంధనలు, ప్రాజెక్టుల నమోదు, కొనుగోలుదారుల హక్కులపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులను నిర్వహిస్తున్నట్లు శివారెడ్డి తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రతినిధులు నిబంధనలను పూర్తిగా తెలుసుకుని వాటిని పాటించాలని సూచించారు.

## ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలపై కేంద్రం కీలక ప్రతిపాదన..

# ఇక 20 ఏళ్ల వరకు నడపొచ్చా?

ఈవీ, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాల వయసు పెంచే ప్రతిపాదన

గరిష్ఠ వయోపరిమితి 17, 20 ఏళ్లకు పెంపు

అదనంగా ఐదేళ్ల జాతీయ పర్మిట్ ఆథరైజేషన్‌కు అవకాశం

ఐదేళ్ల రుసుము రూ.82,500గా ప్రతిపాదన

వాహన్ డేటాబేస్‌తో పేపర్‌వర్క్ తగ్గింపు



కమర్షియల్ ఎలక్ట్రిక్, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాలకు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదన చేసింది. జాతీయ పర్మిట్ పరిధిలో ఉన్న ఈ వాహనాల గరిష్ఠ వయసును మరో ఐదేళ్లు పెంచాలని ప్రతిపాదించింది. దీనికి సంబంధించి కేంద్ర రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం జాతీయ పర్మిట్ పరిధిలోని కొన్ని వాణిజ్య వాహనాలకు 12 ఏళ్లు, మరికొన్ని వాహనాలకు 15 ఏళ్ల వయోపరిమితి ఉంది. ప్రతిపాదన అమల్లోకి వస్తే ఎలక్ట్రిక్, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాలకు ఈ పరిమితి వరుసగా 17 ఏళ్లు, 20 ఏళ్లకు పెరగనుంది. అయితే ఈ సడలింపు అన్ని కమర్షియల్ వాహనాలకు వర్తించదు. బ్యాటరీ, హైడ్రోజన్, సహజ వాయువుతో నడిచే వాటికే పరిమితం కానుంది. కాలుష్యాన్ని తగ్గించే వాణిజ్య రవాణాను ప్రోత్సహించడంలో భాగంగానే ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. జాతీయ పర్మిట్ ఉన్న వాహన యజమానులకు మరో వెసులుబాటును కూడా కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ప్రతి ఏడాది పర్మిట్ ఆథరైజేషన్ పునరుద్ధరించుకోవాల్సి ఉండగా.. ఇకపై ఒకేసారి ఐదేళ్లకు తీసుకునే అవకాశం కల్పించనుంది. వార్షిక రుసుము రూ.16,500గానే ఉంటుంది. ఐదేళ్లకు మొత్తం రూ.82,500 చెల్లించాల్సి ఉంటుంది. వాహనాలకు సంబంధించిన పత్రాల ప్రక్రియను కూడా సులభతరం చేయాలని కేంద్రం భావిస్తోంది. వాహన్ డేటాబేస్‌ను ఉపయోగించడం ద్వారా కాగితపు పనిని తగ్గించనుంది. తాత్కాలిక రిజిస్ట్రేషన్ నిబంధనల్లోనూ మార్పులు ప్రతిపాదించింది. బాడీ అమర్చని చాసిస్‌కు ఆరు నెలల తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఇవ్వనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని ఒక్కోసారి 30 రోజులు చొప్పున పొడిగించే అవకాశం ఉంటుంది. ఈ ముసాయిదా నిబంధనలపై ప్రజలు, సంబంధిత వర్గాల నుంచి అభ్యంతరాలు, సూచనలు కోరారు. నోటిఫికేషన్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తేదీ నుంచి 30 రోజుల్లోగా అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉంటుంది.

## గంగైఇక్తిస్ ఇండోనేపాలికస్'గా నామకరణం

భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో ఓ బోరుబావి నుంచి బయటపడ్డ జీవి

శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించిన సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో

గంగానది పేరుతో దీనికి 'గంగైఇక్తిస్' అనే పేరు

'చౌధురిడే' కుటుంబానికి చెందిన కొత్త జాతిగా గుర్తింపు

జూకీస్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వివరాలు



సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియో శాస్త్రవేత్తలను ఓ అరుదైన చేప జాతి ఆచూకీ వైపు నడిపించింది. సాధారణంగా చేపలకు ఉండే లక్షణాలకు పూర్తిగా భిన్నంగా, అచ్చం వానపాములా కనిపించిన ఓ చిన్న జీవి భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో ఓ బోరుబావి నుంచి బయటకు వచ్చింది. 2024లో సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో శాస్త్రవేత్తల దృష్టి దానిపై పడింది. పూర్తిగా చీకటిగా ఉండే భూగర్భ జలాల్లో ఈ జీవి బయటపడటంతో ఇది ఇంతవరకు గుర్తించని కొత్త జాతి కావచ్చని పరిశోధకులు అనుమానించారు. ఈ వింత చేపకు శాస్త్రవేత్తలు 'గంగైఇక్తిస్ ఇండోనేపాలికస్' అనే పేరు పెట్టారు. గంగానది పేరుతో దీనికి 'గంగైఇక్తిస్' అనే పేరు పెట్టినట్లు పరిశోధకులు తెలిపారు. దాదాపు నాలుగు సెంటీమీటర్ల పొడవు ఉండే ఈ చేపకు కళ్లు చాలా చిన్నగా ఉంటాయి. భూగర్భంలో ఎలాంటి వెలుతురు లేకపోవడంతో చూపు అవసరం లేకపోవడమే ఇందుకు కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ చేపకు పెద్ద రెక్కలు లేవు. నీటితో నిండిన మట్టి పొరలు, భూగర్భంలోని తడి ప్రాంతాల్లో వానపాములా శరీరాన్ని మెలితిప్పుకుంటూ కదులుతుంది. బయటకు చూస్తే వానపాములా కనిపించినప్పటికీ, మైక్రో-సీటీ స్కానింగ్, జన్యు విశ్లేషణల ద్వారా ఇది పూర్తిగా భిన్నమైన చేప జాతి అని పరిశోధకులు నిర్ధారించారు. ఇది 'చౌధురిడే' కుటుంబానికి చెందిన కొత్త జాతిగా గుర్తించారు. ఈ అరుదైన చేపను పట్టుకోవడం మాత్రం పరిశోధకులు చాలా శ్రమించారు. బోరుబావులను గుర్తించి వాటి యజమానుల అనుమతి తీసుకొని పరిశోధకులు నీటిని చేతులతో బయటకు తోడారు. సుమారు 2,000 లీటర్ల నీటిని బయటకు తీసిన తర్వాత మొదటి చేప కనిపించింది. అయితే అది గాయపడి వెంటనే చనిపోయింది. మరో 500 లీటర్ల నీటిని తోడిన తర్వాత రెండో చేప లభించింది. అదే పూర్తి స్థితిలో లభించిన నమూనా కావడంతో దానిని ఈ కొత్త జాతికి 'హోలోటైప్'గా శాస్త్రవేత్తలు గుర్తించారు. ముంబైకి చెందిన ఠాక్రే వైల్డ్‌లైఫ్ ఫౌండేషన్, కొల్హాపూర్‌లోని శివాజీ యూనివర్సిటీ, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన షాంఘై సింక్రోట్రాన్ రేడియేషన్ ఫెసిలిటీ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన పరిశోధకులు కలిసి ఈ అధ్యయనం నిర్వహించారు. ఈ పరిశోధన వివరాలు 'జూకీస్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఇండో-గంగా మైదానాల్లో, గంగానది పరివాహక ప్రాంతంలో గుర్తించిన తొలి భూగర్భ జల చేపగా దీన్ని పరిశోధకులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో సాధారణంగా కనిపించిన ఓ వీడియో చివరకు శాస్త్రవేత్తలను భూమి లోపల దాగి ఉన్న అరుదైన జీవ వైవిధ్యాన్ని కనుగొనేలా చేసింది. కోట్లాది మంది జీవనానికి నీరు, ఆహారం, ఉపాధిని అందించే గంగానది పరివాహక ప్రాంతంలో ఇలాంటి వింత జీవి బయటపడటం శాస్త్రవేత్తలకు ఆసక్తికరమైన పరిణామంగా మారింది. సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ ఆవిష్కరణ ఇప్పుడు ప్రపంచ శాస్త్రీయ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది.

## టెస్టుల్లో రిషభ్ పంత్ చరిత్ర..

## 100 సిక్సర్లు కొట్టిన తొలి భారత క్రికెటర్‌గా రికార్డు!

టెస్టుల్లో పంత్ 100 సిక్సర్లు పూర్తి చేసిన పంత్

ఈ ఘనత సాధించిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డు

శ్రీలంకతో గాలె టెస్టులో రికార్డు నమోదు

లహిరు కుమార బౌలింగ్‌లో సిక్సర్

ప్రపంచంలో 100 సిక్సర్లు కొట్టిన నాలుగో బ్యాటర్



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ టెస్టు క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టుల్లో 100 సిక్సర్లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. శ్రీలంకతో గాలెలో జరుగుతున్న తొలి టెస్టులో ఈ ఘనత సాధించాడు. లహిరు కుమార బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టి పంత్ ఈ మైలురాయిని అందుకున్నాడు. పంత్ తనదైన ఆటతో ఈ రికార్డును సాధించాడు. కుమార వేసిన బంతిని ముందుకు వచ్చి లెగ్ సైడ్ వైపు భారీ షాట్ ఆడాడు. బంతి నేరుగా బౌండరీ దాటి సిక్సర్‌గా వెళ్లింది. దీంతో పంత్ టెస్టు కెరీర్‌లో 100 సిక్సర్లు పూర్తి చేసుకున్నాడు. అదే సమయంలో టెస్టుల్లో తన 20వ అర్ధశతకాన్ని నమోదు చేశాడు. ఈ ఘనతతో పంత్ ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అరుదైన జాబితాలో చేరాడు. టెస్టుల్లో 100 సిక్సర్లు కొట్టిన నాలుగో బ్యాటర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ 138 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెకల్లమ్ 107 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నాడు. పంత్ 100 సిక్సర్లతో మూడో స్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్ కీపర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ కూడా 100 సిక్సర్లు బాదాడు. టెస్టుల్లో పంత్ సిక్సర్ల వేగం కూడా ప్రత్యేకంగా నిలిచింది. అతడు 100 సిక్సర్లను 49.2 బంతులకు ఒకటి చొప్పున సాధించాడు. ఈ విషయంలోనూ పంత్ దూకుడు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు ఏ భారత బ్యాటర్ కూడా టెస్టుల్లో 100 సిక్సర్ల మార్క్‌ను అందుకోలేదు. దీంతో పంత్ పేరు భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచింది.

## అమెరికా కలలకు గండి.. భారీగా పడిపోయిన

# భారతీయుల గ్రీన్ కార్డ్ ఆమోదాలు

భారతీయుల కోసం ఉద్దేశించిన ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ ఆమోదం రేటు భారీగా పతనం

2025లో 49.1శాతంగా ఉన్న రేటు 2026 ప్రథమార్ధంలో 35 శాతానికి క్షీణత

అధికారుల కఠిన వైఖరి వల్లే తిరస్కరణలు పెరిగాయంటున్న ఇమ్మిగ్రేషన్ నిపుణులు

భారత టెక్ ప్రొఫెషనల్స్‌పై ఈ ప్రభావం అత్యధికంగా ఉన్నట్టు వెల్లడి

ప్రత్యామ్నాయంగా కెనడా, యూకే వైపు చూస్తున్న వృత్తి నిపుణులు




అసాధారణ ప్రతిభ కలిగిన వృత్తి నిపుణులకు అమెరికాలో శాశ్వత నివాసం కల్పించే ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ ఆమోదాల విషయంలో భారతీయులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2026 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో భారతీయుల ఆమోదం రేటు కేవలం 35 శాతానికి పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే ఇది చాలా తక్కువ కావడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా భారత టెక్నాలజీ నిపుణులపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.

గణాంకాలు ఏం చెబుతున్నాయి?

యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) డేటాను విశ్లేషించిన బౌండ్‌లెస్ ఇమ్మిగ్రేషన్ సంస్థ ఈ గణాంకాలను వెల్లడించింది. దీని ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరంలో ఈబీ-1ఏ కేటగిరీ కింద భారతీయులు 14,250 పిటిషన్లు దాఖలు చేయగా, వాటిలో 6,993 ఆమోదం పొందాయి. అప్పుడు ఆమోదం రేటు 49.1 శాతంగా ఉంది. కానీ, 2026 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో (రెండు త్రైమాసికాలు) దాఖలైన 7,316 పిటిషన్లలో కేవలం 2,571 మాత్రమే ఆమోదం పొందాయి. దీంతో ఆమోదం రేటు 35 శాతానికి పడిపోయింది. ఇదే సమయంలో తిరస్కరణల సంఖ్య కూడా పెరిగింది.

ఎందుకు ఈ పరిస్థితి?

అసాధారణ ప్రతిభ, నైపుణ్యాలు ఉన్న వ్యక్తులు ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. దీనికోసం యూఎస్‌సీఐఎస్ నిర్దేశించిన పది ప్రమాణాలలో కనీసం మూడింటిని దరఖాస్తుదారులు తప్పనిసరిగా అందుకోవాలి. అయితే, గత కొంతకాలంగా అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణుల దరఖాస్తుల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు.

బౌండ్‌లెస్ ఇమ్మిగ్రేషన్ సహ వ్యవస్థాపకుడు జియావో వాంగ్ మాట్లాడుతూ.. "ఈబీ-1ఏ ఆమోదాల తగ్గుదల ప్రభావం భారత టెక్ నిపుణులపై ఎక్కువగా ఉంది. వారి తర్వాత చైనా దరఖాస్తుదారులపై కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది" అని తెలిపారు. ఇమ్మిగ్రేషన్ అటార్నీ జోయెల్ యానోవిచ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దరఖాస్తుదారుల నాణ్యత తగ్గలేదని, చట్టంలో మార్పులు రాలేదని, కానీ దరఖాస్తులను పరిశీలించే అధికారులు కఠినమైన ప్రమాణాలను వర్తింపజేస్తున్నారని ఆయన వివరించారు.

### ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ

ఈబీ-1ఏ విభాగంలో తిరస్కరణలు పెరగడం, ఇతర ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డ్ విభాగాలలో సుదీర్ఘ నిరీక్షణ ఉండటంతో చాలా మంది భారతీయులు ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నారు. కొందరు ఈబీ-1సీ (మల్టీనేషనల్ మేనేజర్), ఈబీ-5 (పెట్టుబడిదారుల కార్యక్రమం) వంటి ఇతర మార్గాలను పరిశీలిస్తున్నారు. మరికొందరు అమెరికాను వీడి కెనడా, యూకే వంటి దేశాలకు వలస వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. మొత్తం మీద అమెరికాలో నైపుణ్యం కలిగిన వలసదారుల పట్ల పెరుగుతున్న కఠిన వైఖరి, ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతుల వలస సరళిని మార్చేలా కనిపిస్తోంది.

# భారత్‌లో పిల్లల అశ్లీల కంటెంట్‌పై మెటా ఉక్కుపాదం..

ప్రభుత్వంతో చర్చల వేళ కీలక నిర్ణయం

పిల్లల అశ్లీల కంటెంట్‌పై చర్యలను ముమ్మరం చేసిన టెక్ దిగ్గజం మెటా

కేంద్ర ఐటీ శాఖతో చర్చల నేపథ్యంలో ఈ కీలక పరిణామం

నిబంధనలు పాటించకపోతే 'సేఫ్ హార్బర్' రక్షణ ఉండదని ప్రభుత్వం స్పష్టీకరణ

ఒకసారి తీసేసిన కంటెంట్ మళ్లీ రాకుండా నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు

కంటెంట్ విధానాల్లో భారతీయ సంస్కృతిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన




భారత్‌లోని తమ ప్లాట్‌ఫామ్‌లలో పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ (సీఎస్‌ఏఎం) వ్యాప్తిని అడ్డుకోవడంతో పాటు, అది మళ్లీ ప్రత్యక్షం కాకుండా అరికట్టేందుకు అమెరికా టెక్ దిగ్గజం మెటా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో జరుపుతున్న చర్చల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

'ఎన్డీటీవీ' ప్రాఫిట్ కథనం ప్రకారం.. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ, మెటా మధ్య ఈ విషయంపై కీలక చర్చలు జరిగాయి. చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను మెటా ఎలా నిర్వహిస్తోంది, ఒకసారి గుర్తించి తొలగించిన హానికరమైన కంటెంట్ మళ్లీ ప్రత్యక్షం కాకుండా నిరోధించడంలో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల బాధ్యతపై ఈ చర్చలు ప్రధానంగా దృష్టి సారించాయి. పిల్లలపై లైంగిక వేధింపుల కంటెంట్ భారతీయ చట్టాలను స్పష్టంగా ఉల్లంఘించడమే కాబట్టి, ఈ విషయంలో మెటా చాలా అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఒకసారి ఫ్లాగ్ చేసి తొలగించిన కంటెంట్ మళ్లీ సర్క్యులేట్ కాకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది.

'సేఫ్ హార్బర్' రక్షణపై ప్రభుత్వం స్పష్టత

ఈ నివేదికలోని వర్గాల సమాచారం ప్రకారం.. చట్టపరమైన నిబంధనలను పాటించడంలో విఫలమైతే, ప్లాట్‌ఫామ్‌లకు 'సేఫ్ హార్బర్' (చట్టపరమైన రక్షణ) లభించదని ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అయితే, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై సెన్సార్‌షిప్ విధించడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, భారతీయ చట్టాలకు కట్టుబడి ఉండేలా చూడటమే తమ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. సామాజిక ప్రయోజనాలకు, హానికరమైన అంశాలకు మధ్య ప్లాట్‌ఫామ్‌లు సరైన సమతుల్యతను పాటించాల్సిన అవసరం ఉందని కూడా నివేదిక పేర్కొంది.

సోషల్ మీడియా వ్యసనం, దోపిడీకి సంబంధించిన కంటెంట్ వ్యాప్తి వంటివి కూడా ఆందోళన కలిగించే అంశాలుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో కంటెంట్ మోడరేషన్ విధానాల రూపకల్పన, అమలులో స్థానిక సాంస్కృతిక సందర్భాన్ని పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యమని ప్రభుత్వం నొక్కి చెప్పినట్లు సమాచారం. నిబంధనలు ఉల్లంఘిస్తే ఇంటర్మీడియరీలు 'సేఫ్ హార్బర్' రక్షణను కోల్పోయే అవకాశం ఉన్నప్పటికీ, ఏదైనా నిర్దిష్ట సందర్భంలో ఆ రక్షణ వర్తిస్తుందా లేదా అనేది చట్టపరమైన నిబంధనల పాటింపు ఆధారంగా కోర్టులు నిర్ణయిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల కంటెంట్ విధానాలు, వినియోగదారుల భద్రతపై నియంత్రణ సంస్థల నిఘా పెరుగుతున్న తరుణంలో ఈ చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## 5జీతో వేగం.. 6జీ పైనా భారత్ దృష్టి..

# నివేదికలో ఆసక్తికర విషయాలు!

2030 నాటికి భారత్‌లో 62 శాతానికి చేరనున్న 5జీ వినియోగం

ఆసియా పసిఫిక్ సగటును అధిగమించనున్న ఇండియా

కవరేజీ కంటే వినియోగం పెంచడమే అసలు సవాల్ అని వెల్లడి

భారత్ డిజిటల్ ప్రగతిపై జీఎస్ఎంఏ నివేదికలో ప్రశంసలు




5జీ టెక్నాలజీ వినియోగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవనుందని, 2030 నాటికి దేశంలో 5జీ స్వీకరణ 62 శాతానికి చేరుకుంటుందని 'గ్లోబల్ మొబైల్ కమ్యూనికేషన్స్ సిస్టమ్(జీఎస్ఎంఏ) తన తాజా నివేదికలో వెల్లడించింది. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంత సగటు 50 శాతం కంటే గణనీయంగా ఎక్కువ కావడం విశేషం. ఈ ప్రాంతంలో బంగ్లాదేశ్, ఇండోనేషియా, పాకిస్థాన్‌లతో పాటు భారత్‌ను కూడా 'ప్రముఖ దేశం'గా జీఎస్ఎంఏ గుర్తించింది.

ఒకప్పుడు నెట్‌వర్క్ కవరేజీ పెద్ద సవాల్‌గా ఉండగా, ఇప్పుడు దేశంలో ఆ సమస్య దాదాపు పరిష్కారమైందని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం కవరేజీ గ్యాప్ 5 శాతానికి పడిపోవడంతో అసలు సవాల్ కవరేజీ నుంచి వినియోగం, స్వీకరణ వైపు మారిందని తెలిపింది. స్మార్ట్‌ఫోన్ల ధరలు, డిజిటల్ నైపుణ్యాల కొరత, ఆన్‌లైన్ భద్రతపై నమ్మకం వంటివి మొబైల్ ఇంటర్నెట్ వాడకానికి ప్రధాన అవరోధాలుగా ఉన్నాయని వివరించింది.

ఈ సవాళ్లను అధిగమించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను నివేదిక ప్రశంసించింది. 'భారత్‌నెట్', 'ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ (పీఎంజీదిశ)' వంటి పథకాలను ఉదాహరణగా పేర్కొంది. పీఎంజీదిశ ద్వారా ఇప్పటికే 6.4 కోట్ల మంది గ్రామీణ పౌరులకు డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చినట్లు గుర్తు చేసింది. అదే సమయంలో డిజిటల్ నమ్మకాన్ని పెంపొందించడం కూడా భారత్‌కు ఆర్థిక ప్రాధాన్యతగా మారుతోందని, 2026 నాటికి ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీపై చేసే ఖర్చు 11.7 శాతం పెరుగుతుందని అంచనా వేసింది. ఇందుకు దేశంలో అమలవుతున్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం దోహదపడుతోందని తెలిపింది.

టెక్నాలజీలో స్వావలంబనపై భారత్ దృష్టి సారించిందని, 'ఆత్మనిర్భర్ భారత్' విధానం ఇందుకు నిదర్శనమని నివేదిక పేర్కొంది. బీఎస్ఎన్ఎల్ దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ టెక్నాలజీని వాడటం, దానిని 5జీకి అప్‌గ్రేడ్ చేసుకునే వీలుండటం గొప్ప విషయమని తెలిపింది. అంతేకాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని భారత్ ఇప్పటికే 6జీ స్పెక్ట్రమ్ రోడ్‌మ్యాప్‌ను కూడా ప్రకటించడం దాని దీర్ఘకాలిక ప్రణాళికకు అద్దం పడుతోందని వివరించింది. 5జీ, కృత్రిమ మేధ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (×శీ) వంటివి తయారీ, సేవల రంగాల్లో ఉత్పాదకతను గణనీయంగా పెంచుతాయని నివేదిక అంచనా వేసింది.

# నిధి అగర్వాల్ కొత్త సినిమా.. ఈసారి ఏకంగా మైథలాజికల్ థ్రిల్లర్!



**వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న సినిమా**
**నిధి పుట్టినరోజున ప్రారంభమైన చిత్రీకరణ**
**సినిమాకు శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం**
**హీరోయిన్ ప్రధానంగా సాగే కథ**

హీరోయిన్ నిధి అగర్వాల్ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసారి ఆమె ఓ విభిన్న కథతో అలరించనున్నట్లు తెలుస్తోంది. నిధి తదుపరి చిత్రం మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుందని సినీ వర్గాల సమాచారం. హీరోయిన్ ప్రధానంగా సాగే ఈ కథలో ఆమె ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఆ సంస్థకు తొలి ప్రొడక్షన్. సునీత్ పడోల్కర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'తంత్ర' ఫేమ్ శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నాడు. నిధి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. అదే రోజు చిత్రీకరణ కూడా మొదలైంది. సినిమా ప్రారంభోత్సవంలో పి. అశోక్, పి. రేణుక తొలి షాట్‌కు కెమెరా స్విచాన్ చేశారు.



నిధి అగర్వాల్ చిత్రబృందంతో కలిసి కార్యక్రమంలో పాల్గొంది. ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్', పవన్ కల్యాణ్ నటించిన 'హరి హర వీర మల్లు' చిత్రాల్లో నిధి నటనకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ఆమె ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

సినిమా ప్రారంభం సందర్భంగా మేకర్స్ నిధి ఫస్ట్‌లుక్‌ను కూడా విడుదల చేశారు. అందులో ఆమె ఒక చేతిలో దీపం పట్టుకుని.. మరో చేతితో దానికి రక్షణగా నిలిచినట్లు కనిపిస్తోంది. వెనుక భాగంలో అనేక చేతులతో ఉన్న దేవత ఆకారం కనిపిస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి హీరోయిన్ చుట్టూ తిరిగేలా బలమైన కథను సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.



# 'సలార్ 2'పై బిగ్ అప్డేట్.. అదే టైమ్‌లో రిలీజ్ కన్‌ఫర్మ్!






ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'సలార్ 2: శౌర్యాంగపర్వం'. మొదటి భాగం 'సలార్: పార్ట్ 1 - సీజ్‌ఫైర్' థియేటర్లలో తెచ్చిన తుఫాన్ ఎలాంటిదో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సీక్వెల్ షూటింగ్ రిలీజ్ కి సంబంధించి, ఒక సాలిడ్ అప్డేట్ బయటకు వచ్చింది. ఈ వార్తతో ప్రభాస్ అభిమానుల్లో ఒక్కసారిగా పండగ వాతావరణం నెలకొంది. మరి ఆ అప్డేట్ పైన మనము ఓ లుక్ వేద్దాం.. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న 'సలార్ 2' షూటింగ్ ఇప్పటికే కొంత భాగం పూర్తయింది. మిగతా చిత్రీకరణను వచ్చే ఏడాదిలోనే అంటే 2027లో పూర్తి చేయాలని మేకర్స్ గట్టిగా డిసైడ్ అయ్యారు. ఇక ఖాన్సార్ సామ్రాజ్యంలో దేవ, వరదరాజ మన్నార్ ల మధ్య రాబోయే అసలైన యుద్ధం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ తాజా క్లారిటీతో సినిమాపై మరింత హైప్ పెరిగింది. ఎన్టీఆర్ సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీ: ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో కలసి 'డ్రాగన్' సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుండగా, 2027 ప్రారంభం నాటికే దీన్ని పూర్తి చేయాలని నీల్ ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమా పనులు ముగియగానే ప్రశాంత్ నీల్ తన దృష్టినంతా పూర్తిగా 'సలార్ 2' పైనే పెట్టనున్నారు. వరుస ప్రాజెక్టులతో ప్రభాస్ హడావిడి: మరోవైపు ప్రభాస్ కూడా తన చేతిలో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'ఫౌజీ' చిత్రం ముగింపు దశకు చేరుకుంది. అలాగే 'స్పిరిట్', 'కల్కి 2' చిత్రాల షూటింగ్‌లు కూడా రీసెంట్‌గానే మొదలయ్యాయి. ప్రశాంత్ నీల్ వచ్చేలోగా ప్రభాస్ తన 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్స్ ఒక కొలిక్కి తీసుకురానున్నారు.

# 25వ సినిమా.. చైతూ ఏ లెక్కలో వెళ్తాడో!



నాగచైతన్య కెరీర్ ఇప్పుడు 25వ సినిమా దగ్గరకు వచ్చేసింది. మైల్‌స్టోన్ నంబర్ కావడంతో సహజంగానే ఫ్యాన్స్‌లో కాస్త ఎక్కువ అంచనాలు ఉంటాయి. అయితే అంతకంటే ముందు చైతూ చేస్తున్న వృషకర్మ కూడా చిన్న సినిమా కాదు. తండేల్ తో ఇప్పటికే వంద కోట్ల క్లబ్ చూసిన చైతూ, ఇప్పుడు తన కెరీర్‌లోనే పెద్ద కాన్వాస్‌లో కనిపించే సినిమాతో ముందుకు వస్తున్నాడు. విరూపాక్షతో తొలి సినిమాకే వంద కోట్ల రేంజ్ చూసిన కార్తీక్ దండు వృషకర్మను తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటివరకు బయటకు వచ్చిన కంటెంట్‌లో మిస్టరీ, అడ్వెంచర్, గ్రాఫిక్స్‌కు మంచి స్పేస్ కనిపిస్తోంది. చైతూ కూడా ఇంతకుముందు చేయని ప్రపంచంలోకి వెళ్లాడు. సినిమా కంటెంట్ క్లిక్ అయితే తండేల్ తర్వాత ఆయన మార్కెట్‌ను మరో మెట్టు ఎక్కించే అవకాశం దీనికి ఉంది. అందుకే వృషకర్మ తర్వాత వచ్చే 25వ సినిమా మీద ఫ్యాన్స్ లెక్క కూడా కాస్త వేరుగా ఉంటుంది. మైల్‌స్టోన్ కాబట్టి భారీ బడ్జెట్ ఉండాలనే రూల్ ఏమీ లేదు. కానీ ముందు సినిమా విజువల్‌గా పెద్ద స్థాయిలో ఉండి, బాక్సాఫీస్ దగ్గర కూడా మంచి రిజల్ట్ ఇస్తే తర్వాత వచ్చే సినిమాకు అంచనాలు ఆటోమేటిక్‌గా పెరుగుతాయి. అప్పుడు 25వ సినిమా కోసం చైతూ ఎలాంటి కథ ఎంచుకుంటాడన్నదే ఎక్కువ ఆసక్తి పెంచుతుంది. ఇక్కడే వెంకీ అట్లూరి పేరు వినిపిస్తోంది. నాగవంశీ నిర్మాణంలో చైతూ 25వ సినిమాను వెంకీ డైరెక్ట్ చేసే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇంకా అధికారికంగా ఏమీ ఫిక్స్ కాలేదు. కానీ ఈ కాంబినేషన్ నిజమైతే ఫ్యాన్స్ లో అంచనాలు మళ్ళీ మరోలా పెరుగుతాయి. వృషకర్మ తరహా భారీ అడ్వెంచర్ తర్వాత వెంకీ అదే రూట్‌లో వెళతాడా అనేది అసలు డౌట్

# రాశి ఖన్నా స్టన్నింగ్ లుక్స్.. సోషల్ మీడియాలో క్రేజీ ఫొటోలు



టాలీవుడ్ అందాల భామ రాశి ఖన్నా సరికొత్త గ్లామరస్ ఫొటోషూట్‌తో సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఆమె అద్భుతమైన అందాలు, స్టైలిష్ లుక్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. వింటేజ్, వింటర్-చిక్ శైలిలో ఆమె పంచుకున్న ఈ లేటెస్ట్ పిక్స్ ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రాశి ఖన్నా గ్లామర్, ఆమె ఫ్యాషన్ సెన్స్ చూసి నెటిజన్లు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తూ ఈ ఫొటోలను తెగ ట్రెండ్ చేస్తున్నారు. 5 అదిరిపోయే డ్రెస్సింగ్ స్టైల్ : ఈ లేటెస్ట్ ఫొటోషూట్‌లో రాశి ఖన్నా ధరించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భుజాలపై నుండి జారిపడేలా డిజైన్ చేసిన ఎరుపు రంగు శాలువాను టాప్‌లా స్టైల్ చేయగా, దానికి మ్యాచింగ్‌గా హై-వేస్ట్ బ్లాక్ అండ్ వైట్ ప్లీటెడ్ చెకర్డ్ మిడ్డీ స్కర్ట్ ధరించారు. ఇక ఈ కలర్ కాంబినేషన్ ఆమెకు వింటాజ్ లుక్‌తో పాటు రాయల్ ఎలిగెన్స్ తెచ్చిపెట్టింది. అలరిస్తున్న మేకప్, హెయిర్ స్టైల్: సాఫ్ట్ వేవీ హెయిర్, వార్మ్ బ్రాంజ్ మేకప్, ఫ్లష్ నూడ్ లిప్‌స్టిక్‌తో రాశి చాలా క్లాసీగా కనిపిస్తున్నారు. కెమెరా వైపు ఆమె చూస్తున్న తీరు, చూపులతోనే మాయ చేసేలా ఉంది. ఇక సౌత్ నుంచి నార్త్ వరకు అన్ని భాషల ప్రేక్షకులను తన నటనతో, అందంతో మెప్పిస్తున్న రాశి ఖన్నా, ఫ్యాషన్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం రాశి ఖన్నా కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లలో ఆమె వరుసగా పెద్ద సినిమాల్లో నటిస్తున్నారు. రాశి ఖన్నా తమిళంలో 'అగత్యా, తెలుగులో 'తెలుసు కదా' అలాగే వార్ డ్రామా '120 బహదూర్' సినిమాల్లో నటించి మెప్పించారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి 'ఉస్తాద్ భగత్ సింగ్'లో కూడా నటించారు. ఇక రజనీకాంత్‌తో 'ధర్మన్' మూవీలో నటిస్తూ భారీ ప్రాజెక్టులను తన ఖాతాలో వేసుకున్నారు. గతంలో షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి నటించి మంచి విజయం సాధించిన 'ఫర్జీ' సిరీస్‌కు సీక్వెల్‌గా రాబోతున్న 'ఫర్జీ 2' షూటింగ్‌లో తాజాగా ఆమె పాల్గొంటున్నారు. ఇందులో ఆమె 'మేఘా వ్యాస్' అనే పాత్రలో మరోసారి మెప్పించనున్నారు. ఈ విషయాన్ని రాశి స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఇటీవల వెల్లడించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గ్లామరస్ ఫొటోషూట్‌లతో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ, మరోవైపు వైవిధ్యమైన సినిమాలతో దూసుకుపోతున్న రాశి ఖన్నా, రాబోయే



# డిలే భారాన్ని సంక్రాంతి మోయగలదా

సాయి దుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల ఏటిగట్టు' సినిమాను ఇంకా ఎంత కాలం సాగదీస్తారు అనే టాక్ అయితే ఉంది. మొదట్లో ఈ మూవీని 2025 సెప్టెంబర్ 25న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. ఆ డేట్ వర్కౌట్ కాలేదు. ఆ తర్వాత ఈ ఏడాది జూన్ లో ఒక అప్డేట్ ఇస్తూ 2026 డిసెంబర్ లో థియేటర్లలోకి తీసుకొస్తామని చెప్పారు. కట్ చేస్తే ఇప్పుడు ఏకంగా 2027 జనవరి 12కి వాయిదా వేశారు. ఫైనల్ గా సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నారు. పండగ సీజన్ దొరకడం పెద్ద ప్లస్ పాయింట్ అయినా, ఇన్నాళ్ల డిలేని సంక్రాంతి అడ్వాంటేజ్ ఒక్కటే బ్యాలెన్స్ చేయగలదా అనే డౌట్ వస్తుంది. వచ్చే ఏడాది సంక్రాంతి రేసు ఇప్పటికే టైట్ అయిపోయింది. జనవరి 8న మహాకాళి థియేటర్లలోకి వస్తుంటే, శర్వానంద్ శ్రీను వైట్ల కాంబోలో తెరకెక్కిన జార్జ్ క్రిష్ జనవరి 14న రాబోతోంది. నాగార్జున కూడా సడన్ సర్ ప్రైజ్ ఇవ్వచ్చు. వీటికి తోడు వెంకటేష్ కళ్యాణ్ రామ్ లతో అనిల్ రావిపూడి చేస్తున్న మల్టీస్టారర్ సినిమా కూడా పండగనే టార్గెట్ చేసింది. రిలీజ్ టైమ్ కి వీటిలో ఎన్ని సినిమాలు రేసులో నిలబడతాయో ఇప్పుడే చెప్పలేం కానీ, బాక్సాఫీస్ దగ్గర మాత్రం గట్టి ఫైట్ తప్పదనే విషయం క్లియర్ గా తెలుస్తోంది. సంబరాల ఏటిగట్టు టీమ్ కు ఉన్న అసలు సమస్య రిలీజ్ డేట్ ఒక్కటే కాదు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్, క్యారెక్టర్ పోస్టర్లు ఎప్పుడో బయటకు వచ్చేశాయి. మధ్యలో ఇలా పదే పదే రిలీజ్ వాయిదా పడుతూ వస్తుంటే జనాల్లో ఆటోమేటిక్ గా ఆసక్తి తగ్గిపోతుంది. జనవరి వచ్చేసరికి ఇది ఎప్పటినుంచో నానుతున్న సినిమా అనే ఫీలింగ్ రాకుండా చూసుకోవాలి. ఇప్పుడే చూడాల్సిన ఫ్రెష్ మూవీ అనే వైబ్స్ క్రియేట్ చేయాలి. దానికి తగ్గట్టుగానే మేకర్స్ ప్రమోషనల్ కంటెంట్ ను చాలా కొత్తగా డిజైన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. పండగ సీజన్ అనగానే బిజినెస్ పరంగా రేట్లు పెంచి అమ్ముకునే ఆస్కారం ఉంటుంది. అయితే ఇప్పటికే చాలా డిలే అయిన ప్రాజెక్ట్ కావడంతో, సంక్రాంతి పేరు చెప్పి థియేట్రికల్ టార్గెట్ ను అమాంతం పెంచేస్తే అసలుకే మోసం వస్తుంది. ఒకేసారి ఐదారు సినిమాలు థియేటర్లలో ఉన్నప్పుడు కచ్చితంగా స్క్రీన్స్ పంచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అలాంటప్పుడు సినిమా టాక్ కాస్త అటూ ఇటూగా ఉన్నా కలెక్షన్స్ రికవర్ చేసుకోవడానికి టైమ్ దొరకదు. కాబట్టి రేట్ల విషయంలో మేకర్స్ జాగ్రత్తగా అడుగులు వేయాలి. వరుస సెలవులు ఉండటం, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కట్టడం వల్ల మంచి టాక్ వస్తే రెండో రోజు నుంచే కలెక్షన్స్ పికప్ అవుతాయి. ఈ సినిమా కోసం సాయి దుర్గా తేజ్ తన లుక్, ఫిజిక్ ను పూర్తిగా మార్చేశాడు. ఐశ్వర్య లక్ష్మి, జగపతి బాబు, శ్రీకాంత్, సాయికుమార్ లాంటి స్ట్రాంగ్ కాస్టింగ్ కూడా ఈ ప్రాజెక్ట్ లో ఉంది. కాబట్టి సినిమాలో కంటెంట్ పరంగా కావాల్సినంత స్టఫ్ ఉందనే చెప్పాలి.






# న్యూయార్క్‌లో 'ఇండియా డే పరేడ్'.. చీఫ్ గెస్ట్‌గా మెరిసిన పూజా హెగ్డే!




అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఆగస్టు 16న నిర్వహించిన 44వ 'ఇండియా డే పరేడ్' అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు టాలీవుడ్, బాలీవుడ్ నటి పూజా హెగ్డే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పసుపు రంగు సాంప్రదాయ దుస్తుల్లో ఆమె మెరిసిపోతూ భారతీయులందరినీ ఆకట్టుకున్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతిని చాటిచెప్పే ఈ వేడుకలో పూజా హెగ్డే సందడి చేయడం మనందరికీ ఎంతో గర్వకారణంగా మారింది. అమెరికా వీధుల్లో భారతీయ కోలాహలం: ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ (ఫీగా) ఆధ్వర్యంలో జరిగిన ఈ పరేడ్, భారతదేశం వెలుపల జరిగే అతిపెద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఒకటిగా నిలిచింది. ఇక మాడిసన్ అవెన్యూలోని ఈస్ట్ 38వ వీధి నుండి ఈస్ట్ 27వ వీధి వరకు ఈ వేడుకలు ఎంతో ఉత్సాహంగా సాగాయి. న్యూయార్క్ వీధులన్నీ భారతీయ జెండాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మారుమోగిపోయాయి. ప్రత్యేక ఇతివృత్తంతో స్వాతంత్ర్య వేడుకలు: ఈ ఏడాది వేడుకలను "సాంప్రదాయంలో సామరస్యం" అనే ప్రత్యేక ఇతివృత్తంతో నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్య 80వ వార్షికోత్సవానికి చిహ్నంగా ఈ కార్యక్రమం నిలిచింది. ఇక విదేశాల్లో ఉంటున్న భారతీయులంతా ఒక్కటై తమ దేశభక్తిని, ఐక్యతను చాటుకోవడానికి ఈ వేడుక ఒక వేదికగా ఉపయోగపడింది. బుల్లితెర నటుల సందడి: ఈ పరేడ్‌లో పూజా హెగ్డేతో పాటు ప్రముఖ టీవీ సిట్‌కామ్ 'తారక్ మెహతా కా ఊల్టా చష్మా' నటీనటులు కూడా పాల్గొని రచ్చ చేశారు. దిలీప్ జోషి (జేఠాలాల్), బల్విందర్ సింగ్ సూరి (రోషన్ సింగ్), నితీష్ భలుని (టపు), సోనాలికా జోషి (మాధవి), అమిత్ భట్ (చంపక్‌లాల్) మరియు మందార్ చంద్వద్కర్ (భిడే) తమ నటనతో, సందడితో అభిమానులను అలరించారు. వేడుకల అనంతరం పూజా హెగ్డే అక్కడి ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "వేలాది మంది భారతీయులు న్యూయార్క్‌లో మన సంస్కృతిని గర్వంగా చూపించడం నిజంగా గొప్ప విషయం. ఇక ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొనడం నాకెంతో గర్వంగా, గౌరవంగా ఉంది. ఈ తీపి జ్ఞాపకం నా గుండెల్లో ఎప్పటికీ ఉండిపోతుంది" అని ఆమె రాసుకొచ్చారు. గ్లోబల్ స్టేజ్‌పై భారతీయ అందం: గ్లోబల్ వేదికపై మన మాతృభూమికి ప్రాతినిధ్యం వహిస్తూ పూజా హెగ్డే ఎంతో గౌరవంగా, హుందాగా వ్యవహరించారు. పసుపు రంగు చీరలో ఆమెను చూసిన అభిమానులు "గ్లోబల్ స్టేజ్‌పై ఇండియాను ఎంతో చక్కగా రిప్రజెంట్ చేశారు" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. విదేశీ గడ్డపై మన సంస్కృతిని సగర్వంగా చాటిచెప్పిన ఈ వేడుక ప్రతి ఒక్కరి హృదయాలను గర్వంతో నింపేసింది.

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

# ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన రుణాలపై సమీక్ష

## కర్నూలు జిల్లాలో 10 వేల దరఖాస్తులను సోర్స్ చేసి అర్హులకు రుణాలు అందించడమే లక్ష్యం



కర్నూలు, ఆగస్టు 19: (మహి న్యూస్): ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు సంబంధించిన రుణాలపై కర్నూలు విద్యుత్ భవన్‌లో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎస్ఈ శ్రీ ప్రదీప్ కుమార్, ఎల్‌డీఎం శ్రీ పి. మోహన్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు, సౌర విద్యుత్ వెండర్లు హాజరయ్యారు. సమావేశంలో సౌర విద్యుత్ రుణాల మంజూరు, దరఖాస్తుల పరిశీలన, రుణాల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలు, పోర్టల్‌లో సాంకేతిక ఇబ్బందులు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించేందుకు గ్రీన్ ఎనర్జీ, ముఖ్యంగా సౌర విద్యుత్ వినియోగం ఎంతో కీలకమని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, పునరుత్పాదక విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. సౌర వెండర్లు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. వెండర్లు, బ్యాంకులకు అవసరమైన సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌డీఎం శ్రీ పి. మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కర్నూలు జిల్లాలో 10,000 ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన దరఖాస్తులను సోర్స్ చేసి, అర్హత కలిగిన లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. బ్యాంకులు, సౌర వెండర్లు సమన్వయంతో పనిచేసి దరఖాస్తుల పరిశీలన, రుణ మంజూరు, డిస్బర్స్‌మెంట్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సౌర వెండర్లు మాట్లాడుతూ కొన్ని దరఖాస్తుల్లో సిబిల్ స్కోర్, పోర్టల్‌లో పేర్ల వ్యత్యాసాలు (నేమ్ మిస్‌మ్యాచ్), బ్యాంకు శాఖల్లో దరఖాస్తుల ప్రాసెసింగ్‌లో జాప్యం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వివిధ బ్యాంకుల అధికారులు స్పందిస్తూ అర్హత కలిగిన లబ్ధిదారుల దరఖాస్తులను వేగంగా పరిశీలించి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి రుణాలను వీలైనంత త్వరగా డిస్బర్స్ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తరించడం ద్వారా పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంపొందించడం, విద్యుత్ పొదుపు సాధించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన లక్ష్యాలను విజయవంతంగా సాధించేందుకు బ్యాంకులు, సౌర వెండర్లు, విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.



# విధుల పట్ల అలసత్వం వహిస్తే ఇంటికే!

### క్రమశిక్షణ, బాధ్యత లేకుంటే సేవలు అనవసరం: నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

### 2వ శానిటేషన్ డివిజన్ డ్రైవర్‌పై చర్యలు.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కర్నూలు, ఆగస్టు 19: (మహి న్యూస్): విధుల పట్ల అలసత్వం, క్రమశిక్షణారాహిత్యం, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారి సేవలు నగరపాలక సంస్థకు అవసరం లేదని హెచ్చరించారు. బుధవారం పాతబస్తీ, జొహరాపురం, ఏ.క్యాంపు తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చిత్తారివీధిలో దోమల నివారణకు లార్విసైడ్ మందు పిచికారీని పరిశీలించి, కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల సీజ్ చేసిన చిన్న, పెద్ద కబేళాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి భోజన నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

### డ్రైవర్‌పై చర్యలకు ఆదేశం

6వ వార్డు చిన్న కబేళా వద్ద చెత్తతో కూడిన ట్రాక్టర్‌ను రహదారిపైనే నిలిపి ఉంచడంతో పాటు, మరో ట్రాక్టర్‌తో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుండటంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ రాము విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, దీంతో చాలాకాలంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే వ్రాతపూర్వక నివేదిక అందజేయాలని, డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

### నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని కమిషనర్ స్పష్టం చేశారు. అప్కాస్ కార్మికులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తొలగింపు చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ సిబ్బంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే వారిపైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి సమయంలో అనవసరంగా గుంపులుగా చేరి ముచ్చట్లు పెట్టడం, అనుమతి లేకుండా సెలవులకు వెళ్లడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆర్. రాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకం

### జిల్లా పర్యటక శాఖ అధికారి సునీల్ కన్నా




నంద్యాల, మహి న్యూస్, ఆగష్టు 19 : ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని జిల్లా పర్యాటకశాఖ అధికారి డాక్టర్ ఏ సునీల్ కన్నా కొనియాడారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్లో టాక్సీ, బస్సు, ఆటో డ్రైవర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వచ్చే యాత్రికులు మరియు ప్రయాణికుల తో ఎలా ప్రవర్తించాలి వారి అవసరాలు ఎలా తీర్చాలి అనే అంశాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి జస్వంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలు పర్యాటక ప్రాంతాల్లో సేవలందిస్తున్నటువంటి సర్వీస్ ప్రొవైడర్లకు ఈ శిక్షణ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు అందులో భాగంగా నంద్యాల పట్టణంలోని బస్సు ఆటో టాక్సీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. స్థానికంగా ఉన్న డ్రైవర్లకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మరియు హోటల్ మేనేజ్మెంట్ కళాశాలకు చెందినటువంటి అధ్యాపకులు డాక్టర్ వి తిమ్మప్ప, భార్గవి, శివరామకృష్ణ డ్రైవర్లకు పర్యాటకులతో ఎలా ప్రవర్తించాలి, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి అనే అంశాలపై శిక్షణనిచ్చారు. అనంతరం డ్రైవర్లకు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు సర్టిఫికెట్లు అందించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు

### కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశాలు

### జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




కర్నూలు, ఆగస్టు 19: (మహి న్యూస్): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల



సామగ్రి సమీకరణ, సిబ్బంది నియామకం, శిక్షణ, భద్రతా ఏర్పాట్లు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పేర్కొన్నారు. చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అంశంపై ముందుగానే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి, సిబ్బంది శిక్షణ తదితర ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఎస్) ద్వారా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, స్వీప్ కార్యక్రమాలు, పరిశీలకుల నియామకం, నామినేషన్లు, నోటీసులు తదితర ఎన్నికల ప్రక్రియలను సమర్థవంతంగా పర్యవేక్షించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, లోపాలు, గ్యాప్‌లను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి దశకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆయా ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలను ముందస్తుగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని సిబ్బంది, ఎన్నికల సామగ్రి, రవాణా, భద్రత తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థలకు సంబంధించి ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ, ప్రచురణ ప్రక్రియను కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అష్యూర్డ్ మినిమమ్ ఫెసిలిటీస్ (ఏఎంఎఫ్) అందుబాటులో ఉండేలా ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

### జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లను వివరించిన కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాకు సుమారు 3,500 బ్యాలెట్ బాక్సులు అవసరమవుతాయని తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఒక ఎంపీడీవో పోస్టును భర్తీ చేయాల్సిన అవసరాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల సామగ్రి సమీకరణ, సిబ్బందికి శిక్షణ, ఎన్నికల విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం తదితర ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను నిబంధనల ప్రకారం చేపడుతున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోపాలు, గ్యాప్‌లను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పూరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు ప్రణాళికతో ఎన్నికల ఏర్పాట్లు కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకట నారాయణమ్మ, జెడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి, డీపీఓ భాస్కర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, అడిషనల్ కమిషనర్ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల

### 2026-27లో రూ.22,323.13 కోట్ల రుణ లక్ష్యం

### వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈ రంగాలకు అధిక ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి




కర్నూలు, ఆగస్టు 19: (మహి న్యూస్): కర్నూలు జిల్లా 2026--27 వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి బుధవారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పి. మోహన్, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల అధికారుల సమక్షంలో విడుదల చేశారు. జిల్లాలో వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ), విద్య, గృహ నిర్మాణం, ఎగుమతులు తదితర రంగాల అభివృద్ధికి అవసరమైన రుణ సదుపాయాలను విస్తృతంగా అందించడమే ప్రణాళిక ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన రుణ ప్రగతిని, 2026--27 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను, గత ఏడాదితో పోల్చిన మార్పులను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ, ఎంఎస్‌ఎంఈ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు.

### 2026-27 వార్షిక రుణ ప్రణాళిక ముఖ్యాంశాలు

కర్నూలు జిల్లాకు 2026--27 సంవత్సరానికి మొత్తం రూ.22,323.13 కోట్ల రుణ లక్ష్యాన్ని నిర్దేశించారు. సుమారు 6,74,445 మంది లబ్ధిదారులకు రుణ ప్రయోజనాలు అందేలా ప్రణాళిక రూపొందించారు.

వ్యవసాయ రంగం: రూ.10,630.07 కోట్లు

ఎంఎస్‌ఎంఈ రంగం: రూ.4,585.26 కోట్లు

విద్యా రుణాలు: రూ.81.37 కోట్లు

గృహ నిర్మాణ రంగం: రూ.310.91 కోట్లు

పేదల జీవనోపాధి/ఇతర ప్రాధాన్యతా రంగాలు: రూ.14.88 కోట్లు

పునరుత్పాదక ఇంధన రంగం: రూ.40.05 కోట్లు

ఇతర రంగాలు: రూ.935.69 కోట్లు

ప్రాధాన్యతా రంగాల (పీఎస్‌ఏ) కింద మొత్తం రూ.16,598.24 కోట్లు, ప్రాధాన్యతేతర రంగాల (నాన్-పీఎస్‌ఏ) కింద రూ.5,724.89 కోట్లు రుణ లక్ష్యంగా నిర్ణయించారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో కర్నూలు జిల్లా బ్యాంకులు మొత్తం రూ.24,153.34 కోట్ల రుణాలను పంపిణీ చేసి, నిర్దేశిత లక్ష్యంలో 138.79 శాతం ప్రగతి సాధించినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ పి. మోహన్ తెలిపారు. 2026--27 సంవత్సరంలో వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈ రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులు, చిన్న వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు సులభంగా అందేలా చర్యలు తీసుకోనున్నట్లు ఎల్‌డీఎం తెలిపారు. జిల్లా అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను బ్యాంకు రుణాలతో అనుసంధానం చేస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆర్థిక సహాయం అందేలా బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ బాబు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పాండే, కెనరా బ్యాంక్ అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ముందస్తు ప్రణాళిక అవసరం



నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 19: గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో, సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మందస్తు చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా, డి పి ఓ, జెడ్పి సీఈవో మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ. జిల్లాలో గ్రామ పంచాయతీలు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పుడు వరకు చేపట్టవలసిన ఎన్నికల మందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అత్యంత బాధ్యతాయుతమైన, సమయపరిమితితో కూడుకున్న ప్రక్రియ అని గ్రామపంచాయతీ ఎన్నికల ప్రారంభ దశ నుండి ముగింపు దశ వరకు సమస్యలు తలెత్తకుండా ప్రతి అంశంపై ముందుగానే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. తమ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు మౌలిక వసతుల అవసరాలు పోలింగ్ కేంద్ర పరిస్థితులు తదితర అంశాలను ముందుగానే గుర్తించి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అధికారులు కచ్చితంగా పాటించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ కు వివరిస్తూ జిల్లాలో జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను, జిల్లాలో ఎన్నికల సన్నాహక చర్యలు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటర్ల జాబితాల తయారీ, ఎన్నికల సామగ్రి సమీకరణ, శాంతిభద్రతల ఏర్పాట్లపై జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ప్రస్తుతం పోలింగ్ కేంద్రాల తనిఖీ ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్లపై ఇప్పటికే స్పష్టత వచ్చిందని, నిర్ణయించిన కాలపట్టిక ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సంబంధించిన రిజర్వేషన్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను ఆగస్టు 22వ తేదీలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.జిల్లాలో మొత్తం 12 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని, జెడ్పీటీసీ స్థానాల జాబితా, గుర్తింపు, కేటాయింపు ప్రక్రియ దాదాపు పూర్తయిందని తెలిపారు..పంచాయతీరాజ్ఎన్నికల సన్నాహాలు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో తొలిసారిగా 20 వార్డులకు సమగ్ర ఓటర్ల జాబితా ను ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 7 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ప్రతిపాదనలను పంచాయతీరాజ్ కమిషనర్‌కు పంపినట్లు వివరించారు. ఓటర్ల జాబితాల తయారీ, పరిశీలన, ప్రచురణ ప్రక్రియలను నిర్ణీత కాలపట్టికకు అనుగుణంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సమగ్ర ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 3వ తేదీన సమగ్ర ఓటర్ల జాబితాను ప్రచురించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. అదనపు బ్యాలెట్ బాక్సుల కోసం ప్రతిపాదనలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సుల సంఖ్యను ముందుగానే అంచనా వేసి అదనపు బ్యాలెట్ బాక్సుల అవసరాన్ని గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

అవసరమైన అదనపు బ్యాలెట్ బాక్సుల కోసం ఇప్పటికే పంచాయతీరాజ్ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర ఎన్నికల సామగ్రి సకాలంలో అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి జిల్లాలోని కొన్ని ప్రాంతాల సున్నితత్వాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జెడ్పీ సిఈఓ, మున్సిపల్ అధికారులు, డిపిఓతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులు సరిగ్గా ఉన్నాయా లేదా ? ఎస్సీ, ఎస్టీ, బీసీ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అంతేకాకుండా సున్నితమైన ప్రాంతాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001,KURNOOL DIST, A.P PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

## ప్రపంచ దేశాలు మొత్తం ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తున్నాయి

### - టీడీపీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా



రాయచోటి, మహిన్యూస్, ఆగస్టు 19: ప్రపంచ దేశాలు మొత్తం ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తున్నాయని టీడీపీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. చంద్రబాబు పాలనను మెచ్చి ప్రపంచవ్యాప్తంగా వ్యాపారవేత్తలు ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక్కటే అని గాజుల ఖాదర్ బాషా తెలిపారు. స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్ ఒక చరిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమావాస్య రెడ్డయ్య, అమీర్ భాష, అబ్దుల్, రోషా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాల లో మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి



గాలివీడు: ఆగష్టు19(మహి న్యూస్): రాయచోటి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి గాలివీడు మండలంలో వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రంఆర్య శంకర్ కోలపారం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం, అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ అనుపత్రి ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ఆర్య శంకర్ కోలపారం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం నూతన ఫిజియోథెరపీ అనుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాలివీడు మండలం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకట శివారెడ్డి, లక్కీరెడ్డి పల్లి మార్కెట్ డైరెక్టర్ పురుం రామాంజులు, టిడిపి నాయకులు కానాల లోకేష్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, సంపత్ నాయక్, జెకేరియా, లక్ష్మయ్య, టిడిపి కుటుంబ సభ్యులు, నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లూరు గంగమ్మ తల్లి దేవాలయానికి బీరువా వితరణ



రాయచోటి, మహిన్యూస్, ఆగస్టు 19 : రాయచోటి మండల పరిధిలోని వల్లూరువాండ్లపల్లెలో గల వల్లూరు గంగమ్మ తల్లి దేవస్థానం లో నూతనంగా పోతుల రాజు సింహద్వారము, బలిపీఠములను నూతనంగా గ్రామ ప్రజలు ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా వల్లూరువాండ్లపల్లెలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసులు వల్లూరు గంగమ్మ తల్లి దేవాలయం పూజారి వల్లూరు గురివిరెడ్డికి నూతన బీరువాను, 50 పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు గురువు రెడ్డి మాట్లాడుతూ చదువు చెప్పడంతో పాటు సేవా దృక్పథం కలిగి ఉండడం చాలా మంచిది అన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రభాకర్ రెడ్డి అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరు వాండ్ల గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు విరివిగా పాల్గొన్నారు

## డీసీఓ దాదా పీర్‌కు ఘన వీడ్కోలు
## నూతన డీసీఓ ఉదయ్‌శ్రీకి స్వాగతం

### డీసీసీ కార్యాలయంలో విద్యార్థి, కుల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం

### అందరినీ సమన్వయం చేస్తూ సేవలందించిన దాదా పీర్



అనంతపురం, మహి న్యూస్ ఆగస్టు 19 అనంతపురం జిల్లా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి (డీసీఓ) దాదా పీర్‌కు విద్యార్థి, కుల, ప్రజాసంఘాలు, మేధావుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాధ్యతల నుంచి విరమణ పొందుతున్న డీసీఓ దాదా పీర్‌తో పాటు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీసీఓ ఉదయ్‌శ్రీని డీసీసీ కార్యాలయంలో సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విలేకరులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 2026--27 విద్యాసంవత్సరంలో తీవ్రమైన అడ్మిషన్ల ఒత్తిడి ఉన్నప్పటికీ డీసీఓ దాదా పీర్ ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. జిల్లా పరిధిలోని 16 గురుకుల పాఠశాలల్లో నెలకొన్న వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి చొరవ చూపారని తెలిపారు.



ఒకవైపు విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తూనే, మరోవైపు విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, ప్రజాసంఘాల నాయకులతో సమన్వయం చేసుకుంటూ వివాదరహితంగా సేవలు అందించారని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలో ఆయన వహించిన బాధ్యతాయుతమైన పాత్ర అందరికీ మార్గదర్శకమని అన్నారు. నూతన డీసీఓగా బాధ్యతలు చేపట్టిన ఉదయ్‌శ్రీ కూడా గురుకుల పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక మధు ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, అప్ప కమిటీ మద్దతు వెంకి మల్లేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న పెద్దన్న, జయరాం, జై భీమ్ పార్టీ గట్టు రామాంజనేయులు, ఎంఎస్ఎఫ్ నగేష్, ఎంఆర్పిఎస్ పృథ్వి, ఏపీఎస్ఎఫ్ హేమంత్, మున్నూరు స్వామి, రామాంజనేయులు, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు
## వరుణ జపం మరియు వరుణ హోమం



చిత్తూరు జిల్లా బంగారుపాలెం ఆగస్టు 19.: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మొగిలి శ్వర స్వామి దేవస్థానం నందు కమీషనరు హిందూ దేవాదాయశాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో విస్తారంగా వానలు పడాలని , రాష్ట్రం సుభిక్షంగా వుండాలని అలయములో వరుణ జపం మరియు వరుణ హోమం నిర్వహించవలసినదిగా ఆదేశించారు.వారి ఆదేశాల మేరకు బుధవారం రోజు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు వరుణ జపం మరియు వరుణ హోమం నిర్వహించడం జరిగినది. అలయము నందు రెండు ప్రధాన కలశములను ఏర్పాటు చేసి వాటికి శాస్త్రోక్తంగా గణపతి పూజ ,వరుణ పూజ అనంతరం నిర్వహించి అలయము వెలుపల గల కోనేరు వద్ద ముగ్గురు రుత్వికులు చేత వరుణ జపం కార్యక్రమం చేయడం జరిగినది. తదుపరి వరుణ జపం పూర్తి అయిన తరువాత అలయము లోపల ఐదుగురు



రుత్వికుల చేత వరుణ హోమం, నైవేద్యం పూర్ణాహుతి అనంతరం ప్రతిష్టించిన కలసం తీసుకొని వెళ్ళి స్వామి వారికి అభిషేకం,హారతి నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమములో అలయ వంశపారంపర్య ధర్మకర్త ఎం.బి .విజయకుమార్ , కార్యనిర్వహణాధికారి ఎ. మునిరాజ అలయ అర్చకులు గంగాధర్ గురుకుల్, సోము గురుకుల్, పవన్ గురుకుల్, దండపాని గురుకుల్ , కార్తిక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం..!!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మహి న్యూస్ ఆగస్టు 19: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాకు వివరించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సంబంధిత పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖల కమిషనర్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కడప కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పాల్గొనగా.. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి డీఆర్వో కె. మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డీపీవో రామచంద్ర, కేఎంసీ కమిషనర్ భవానీప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్.. అన్ని జిల్లాల కలెక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. ఓటర్ల జాబితాల పరిశీలన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, అవసరమైన మౌలిక సదుపాయాలు, ఎన్నికల సిబ్బంది సమీకరణ, శిక్షణ, ఎన్నికల సామగ్రి తదితర అంశాలపై అధికారులు చేపడుతున్న చర్యలను వివరించారు. గతంలో గ్రామ పంచాయతీ, జెడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల విజయవంతానికి ఏ విధంగా కృషి చేశారో అదే స్ఫూర్తితో ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికలను కూడా పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని 39 మండలాల పరిధిలో 619 గ్రామపంచాయతీలు, 6,004 వార్డులు ఉన్నాయని, మొత్తం 11,84,815 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు నిర్వహించని 8 గ్రామపంచాయతీలకు సంబంధించి న్యాయస్థానాల ఉత్తర్వులు, ఎన్నికల బహిష్కరణ తదితర అంశాలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ క్షేత్రస్థాయిలో కొనసాగుతోందని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను ఆగస్టు 23న, తుది జాబితాను ఆగస్టు 31న ప్రచురించేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన కాలపట్టిక ప్రకారం నిర్వహిస్తున్నామని, ఇంటింటి సర్వే ఆగస్టు 18 నుంచి 22 వరకు, ఓటర్ల గుర్తింపు, ముసాయిదా జాబితా ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ, విచారణ అనంతరం గ్రామసభల ద్వారా జాబితాల ధ్రువీకరణ చేపట్టి సెప్టెంబర్



7న తుది జాబితాలను ప్రచురించేలా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బ్యాలెట్ పెట్టెలు, బ్యాలెట్ పత్రాల ముద్రణకు కావాల్సిన కాగితం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై కూడా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సిద్ధంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



మదనపల్లె, మహి న్యూస్, ఆగస్టు 19: జిల్లాలో నిర్వహించనున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా కు వివరించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మదనపల్లె కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల మ్యాపింగ్, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు, ఎన్నికల సామగ్రి అవసరాల అంచనా, సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ప్రతి పంచాయతీ, మండలం, మున్సిపాలిటీకి ఎన్నికల అధికారుల నియామకం తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 411 గ్రామ పంచాయతీలకు సంబంధించి ప్రస్తుతం ఎటువంటి సమస్యలు లేవని తెలిపారు. పోల్ కమ్యూనికేషన్ ప్రక్రియ పూర్తయిందని, పోలీస్ స్టేషన్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందని, నిర్ణయించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు పనుల వేగాన్ని మరింత పెంచుతామని చెప్పారు. కోర్టు కేసుల కారణంగా ప్రభావితమైన యూఎల్‌బిలకు సంబంధించి అవసరమైన సన్నాహక పనులు పూర్తయ్యాయని, తదుపరి కోర్టు తీర్పు మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాల గుర్తింపునకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీతో సమావేశం నిర్వహించి గొడవలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తిస్తున్నామని, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గత ఒకటి రెండు నెలలుగా అసాంఘిక శక్తులపై నిఘా, నియంత్రణ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను ఇతర జిల్లాల నుంచి సమకూర్చుకోవాల్సి ఉందని, ఇందుకోసం అధికారులను పంపించి అవసరమైన సమాచారాన్ని త్వరలో అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన అన్ని సూచనలు, మార్గదర్శకాలను నమోదు చేసుకున్నామని, వాటిని నిబంధనల ప్రకారం అమలు చేస్తూ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ, ఎస్టీఎస్డబ్ల్యూ జిల్లా అధికారి అమర్నాథ్ రెడ్డి, మదనపల్లె, రాయచోటి, పుంగనూరు, బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు ప్రమీల, రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దాల్మియా ప్రభావిత గ్రామస్తుల పరిహారం, పునరావాసం, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..!

### కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### సంస్థ యాజమాన్యం, రెవెన్యూ అధికారులతో సమావేశం



కడప, మహి న్యూస్ ఆగస్టు 19: దాల్మియా పరిశ్రమ ప్రభావిత గ్రామాల ప్రజలకు ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నిబంధనల మేరకు అమలు చేసి, వారికి పూర్తి న్యాయం జరిగేలా చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను, దాల్మియా సంస్థ ప్రతినిధులను



ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి దాల్మియా సంస్థ యాజమాన్య ప్రతినిధులు, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత ఏడాది నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఇచ్చిన హామీలు, తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని అంశాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాధిత ప్రజలకు అందాల్సిన పరిహారం, పునరావాస చర్యలు, అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఇటీవల జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం చిన్నకొమర్లలోని దాల్మియా సిమెంట్ పరిశ్రమను సందర్శించిన అనంతరం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, యువ నాయకుడు భూపేష్ రెడ్డితో కలిసి సమీపంలోని దుగ్గనపల్లె ఆలయం వద్ద ప్రభావిత గ్రామాల ప్రజలతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను వివరించడంతో, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. దుగ్గనపల్లి గ్రామ పునరావాసానికి ఇప్పటికే స్థల పరిశీలన పూర్తయిందని ఆర్డీవో శిరీష తెలిపారు. చిన్నకొమెర్ల గ్రామంలో సుమారు 10 ఎకరాల స్థలాన్ని గుర్తించి, 60 కుటుంబాలకు వసతి కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గండికోట రిజర్వాయర్ నిర్వాసితులకు అందించిన విధానంలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిహారం అందించేందుకు అంగీకారం కుదిరిందని తెలిపారు. పునరావాస ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమ కాంపౌండ్ వాల్ కారణంగా వర్షాలు, వరదల సమయంలో సహజ నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడి వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయన్న ఫిర్యాదులపై కూడా సమీక్షించారు. సమస్య పరిష్కారానికి వంకను విస్తరించాలని నిర్ణయించి, అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి పనులను సాగునీటి శాఖకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. పరిశ్రమల నుంచి వెలువడే దుమ్ముతో పంటలు దెబ్బతింటున్న నేపథ్యంలో ప్రభావిత రైతులకు రాబోయే పంట కాలానికి ఎకరాకు రూ.10 వేల ఇన్‌పుట్ సబ్సిడీ అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవసరాన్ని బట్టి విత్తనాలు, ఎరువుల రూపంలో కూడా సహాయం అందించేలా ప్రక్రియ ప్రారంభించినట్లు అధికారులు



తెలిపారు. నవాబ్‌పేట ప్రాంతంలో మైనింగ్, బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లు దెబ్బతింటున్నాయన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలనతో సమగ్ర సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పురోగతిపైనా సమీక్షించారు. ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. పునరావాసం, పరిహారం, వంక విస్తరణ, పంట నష్టానికి సహాయం, దెబ్బతిన్న ఇళ్ల సర్వే తదితర చర్యలను వేగవంతం చేసి ప్రభావిత గ్రామాల ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సుధ, హౌసింగ్ పీడి రాజారత్నం, రెవెన్యూ అధికారులు, దాల్మియా సంస్థ యాజమాన్య ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com